మోసకారి బాబుకు బుద్ధి చెబుదాం


ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


రాప్తాడులో వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


కదిరిలో సమన్వయకర్త మక్బూల్ అహమ్మద్ ఆధ్వర్యంలో ర్యాలీగా వస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


పుట్టపర్తిలో ర్యాలీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీ మాధవ్,వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు

- విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ కదం తొక్కిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడులో భారీ ర్యాలీలు

విద్యుత్ చార్జీల పెంపుపై వైఎస్సార్‌సీపీ భగ్గుమంది. అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుమేరకు పుట్టపర్తి, ధర్మవరం, కదిరి, రాప్తాడు నియోజకవర్గ కేంద్రాల్లో శుక్రవారం నిర్వహించిన ర్యాలీలు విజయవంతమయ్యాయి. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ డిమాండ్ చేశారు.

ధర్మవరం: మోసకారి చంద్రబాబుకు బుద్ధి చెబుదామని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ ధర్మవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు కదం తొక్కారు..మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు...విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ చేపట్టిన పోరుబాట కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎస్‌బీఐ కాలనీలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. చంద్రబాబు డౌన్‌డౌన్....పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ ...వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్దపెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ అపద్దాలకు మారుపేరు సీఎం చంద్రబాబు నాయుడన్నారు. గత ఎన్నికలకు ముందు అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని పలు మార్లు చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లోనే రూ.15వేల కోట్లకు పైగా భారం మోపి సామాన్యుల నడ్డి విరిచారన్నారు. రాజకీయాల్లో ఇచ్చిన మాటను నిలుపుకొని విలువలు పాటించి విశ్వసనీయతకు మారుపేరు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఒక్క హామీని కూడా నిలుపుకోకుండా మోసానికి మారుపేరుగా నిలిచారన్నారు. విద్యుత్ చార్జీల పెంపు నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తక్షణం ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. అనంతరం విద్యుత్‌శాఖ ఏడీఈ లక్ష్మీనరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, తాడిమర్రి ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ వేముల జయరామిరెడ్డి, పట్టణాధ్యక్షుడు బాలిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణరెడ్డి, పెణుజూరు నాగరాజు, కౌన్సిలర్లు గోరకాటి పురుషోత్తంరెడ్డి, మేడాపురం వెంకటేశ్, అత్తార్ జిలాన్, గజ్జల శివ, జేసీబీ రమణ, బ్రహ్మ, కేతా లోకేష్, బోయ రమాదేవి, చింతా మారుతీ ప్రసాద్, చింతా యల్లయ్య, కడప రంగస్వామి, బడన్నపల్లి కేశవరెడ్డి, మట్టిద్దుల కేశవరెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు కాచర్ల అంజి, కత్తెపెద్దన్న, కోటి సురేష్ బాబు, రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, చెలిమి పెద్దన్న, కేశగాళ్ల క్రిష్ణ, కాళంగి శ్రీన, కరీం, సుభాన్, చిల్లా భాస్కర్‌రెడ్డి, ధర్మవరం, ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల కన్వీనర్‌లు పోతుకుంట రామయ్య, సీపీ నారాయణరెడ్డి, జయరామిరెడ్డి, రామాంజనేయులు, మాజీ కన్వీనర్లు ఇందుకూరు నారాయణరెడ్డి, బగ్గిరి బయపరెడ్డి, బండి వీరనారప్ప, నాయకులు జొన్నలకొత్తపల్లి మనోహర్‌రెడ్డి, ఈశ్వరయ్య, కరుణాకర్ నాయుడు, క్రిష్ణమనాయుడు, కమతం ఈశ్వరయ్య, ఓబుళనాయనపల్లి గంగాధర్ నాయుడు, పోతుకుంట శ్రీనివాస రెడ్డి, వైఎస్సార్ విద్యార్థి విభాగ్ నాయకులు పురుషోత్తం, రాజశేఖర్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

రాప్తాడు: పెంచిన విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా శుక్రవారం విద్యుత్ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా స్థానిక వైఎస్సార్ సర్కిల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అక్కడి నుంచి వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీతో విద్యుత్ కార్యాలయం వరకూ చేరుకున్నారు. అనంతరం పెంచిన విద్యుత్‌చార్జీలను వెంటనే తగ్గించాలని ట్రాన్స్‌కో ఏఈ శివ ప్రసాద్ నాయుడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అందజేశారు.

ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయ్

అలవిగాని హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు ఆ తర్వాత అన్ని వర్గాలను మోసం చేశారని, అందువల్లే ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలను పెంచబోమని ప్రకటించిన చంద్రబాబు కరెంటు చార్జీలు పెంచి రూ.15 వేల కోట్ల మేర భారాన్ని మోపి ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలపై కరెంట్ చార్జీల పేరుతో భారం మోపుతోందన్నారు.

నియోజకవర్గంలో పరిటాల ట్యాక్స్

నియోజకవర్గంలో ప్రతి దానికీ పరిటాల ట్యాక్స్ చెల్లించాల్సి వస్తోందని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ఒక కేజీ టమాట మీద శ్రీరామ్‌కు రూపాయి ట్యాక్స్ కట్టాలని, బ్రాందీ షాపులకు వాళ్ల వాళ్లే టెండర్లు వేసుకున్నా.. వారి వద్ద నుంచి కూడా ప్రతి సీసాకు రూ.10 వసూలు చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. ప్రశ్నించిన సోషల్ మీడియా కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. అందువల్లే అరాచక పాలనకు చమరగీతం పాడేందుకు ప్రజలు సిద్ధమయ్యారని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీలు చంద్రకుమార్, గోవిందరెడ్డి, నాగార్జున, ఎంపీపీలు సుబ్బర హేమలత, అంజలి, వరలక్ష్మీ, వైస్ ఎంపీపీ బోయ రామాంజనేయులు, మండల కన్వీనర్లు జూటూర్ శేఖర్, అమర్‌నాథ్ రెడ్డి, కర్రా హనుమంతరెడ్డి, బండి పవన్ కుమార్, రామాంజనేయులు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్ రెడ్డి, నాయకులు సానే రాజారెడ్డి, నీరుగంటి నారాయణరెడ్డి, బాల పోతన్న, విజయ్‌కుమార్ నాయక్, చిట్రెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

కదిరి టౌన్: కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను ఉపసంహరించుకోవాలని వైఎస్సార్‌సీపీ కదిరి సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ కోరారు. శుక్రవారం కరెంటు చార్జీల బాదుడుపై వైఎస్సార్‌సీపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. పార్టీ కార్యాలయం నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా ర్యాలీగా ఇందిరాగాంధీ సర్కిల్, అంబేడ్కర్ సర్కిల్, వేమారెడ్డి సర్కిల్ మీదుగా విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ కార్యాలయం ముందు పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలని నినాదాలతో ధర్నా చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి రాగానే సర్దుబాటు పేరుతో పేద ప్రజలపై రూ.15 వేల కోట్లు భారం మోపుతున్నారన్నారు. వాటిని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అలవికాని హామీలిచ్చిన కూటమి నేతలు.. అధికారంలోకొచ్చిన తర్వాత విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం విద్యుత్ ఏడీఏ షాజహాన్‌కు వైఎస్సార్‌సీపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వజ్ర భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్, లీగల్ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ లింగాల లోకేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పరికి సాదిక్‌బాషా, ప్రణీత్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, జెడ్పీటీసీలు, కదిరి నియోజవర్గం నుంచి భారీగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

చార్జీల పెంపుతో ప్రజలకు మోయలేని భారం

పుట్టపర్తి: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అన్ని రకాల చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ విమర్శించారు. పెంచిన విద్యుత్ చార్జీకి నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగానే మొదట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికలకు ముందు ప్రజలపై ఎలాంటి భారం మోపని సీఎం చంద్రబాబుతో సహా కూటమి నేతలు గొప్పలు చెప్పారని, తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ చార్జీల మోత మోగించి ప్రజల నడివిరిచారన్నారు. పెంచిన చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి విద్యుత్ కార్యాలయం వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలంటూ ఎస్ఈ సురేంద్రకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నుంచి రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబుళపతి, వైస్ చైర్మన్ తిప్పన్న, ఎంపీపీ రమణారెడ్డి, పట్టణ, రూరల్ కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, జిల్లా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిల్డర్ మల్లికార్జున, మాజీ కన్వీనర్ గంగాద్రి, కౌన్సిలర్లు భాస్కర్‌రెడ్డి, సాయిగీత, మాజీ కౌన్సిలర్లు నారాయణరెడ్డి, సాయి, రాష్ట్ర మహిళా కార్యదర్శి సాయిలీల, కుమారి, కవిత తదితరులు పాల్గొన్నారు. అలాగే బుక్కపట్నం మండలం నుంచి మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు మాజీ చైర్మన్ అవుటాల రమణారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, పతంజలి, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు. కొత్తచెరువు నుంచి ఎంపీపీ గాయత్రి భర్త, సీనియర్ నాయకుడు తలమర్ల సొసైటీ మాజీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ సర్పంచ్ శ్యామ్‌సుందర్‌రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు నారాయణ, సీనియర్ నాయకుడు దాల్ మిల్ సూరి, నాగభూషణ, వాల్మీకి శంకర్, యల్లప్ప, వెంకట్రాముడు, ఆర్ఎంపీ డాక్టర్ హనుమంతరెడ్డి, తదితరులు హాజరయ్యారు. అలాగే నల్లమాడ మండలం నుంచి ఎంపీపీ సునీతబాయి, జిల్లా ఐటీ వింగ్ విభాగం అధ్యక్షుడు గంగిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్‌హెచ్ బాషా, ఓడీచెరువు మండలం నుంచి జెడ్పీటీసీ సభ్యుడు దామోదర్ రెడ్డి, నాయకులు షామీర్‌బాషా, లక్ష్మిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి , అమడగూరు మండలం నుంచి మండల కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త , సీనియర్ నాయకుడు శివశంకర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శేషురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ధర్మవరంలో విద్యుత్‌శాఖ ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


రాప్తాడులో ట్రాన్స్‌కో ఏఈ శివప్రసాద్‌నాయుడుకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి


పుట్టపర్తిలో టాన్స్‌కో ఎస్ఈ సురేంద్రకు వినతిపత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీ మాధవ్ తదితరులు


కదిరిలో విద్యుత్ ఏడీ షాజహాన్‌కు వినతి పత్రం ఇస్తున్న సమన్వయకర్త మక్బూల్ ఇతర నాయకులు

క్లుప్తంగా

మినిమం టైం స్కేల్ వర్తించేలా చూడండి

- మాజీ సీఎం వైఎస్ జగన్‌కు వినతిపత్రం సమర్పించిన జాక్టో నాయకులు

చెన్నేకొత్తపల్లి: విద్యాశాఖలోని డేటా ఎంట్రీ ఆపరేటర్లు, సీఆర్పీలు, అకౌంటెంట్లు, మెసెంజర్లు, కేజీబీవీ సిబ్బందికి మినిమం టైం స్కేల్ వర్తించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని శ్రీ సత్యసాయి జిల్లా జాక్టో నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కోరారు. శుక్రవారం వారు చెన్నేకొత్తపల్లిలో మాజీ సీఎం వైఎస్ జగన్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. వైఎస్ జగన్‌ను కలిసిన వారిలో సమగ్ర శిక్ష జాక్టో సంఘం జిల్లా అధ్యక్షుడు రామసుబ్బారెడ్డి, కోశాధికారి శివారెడ్డి, ఉపాధ్యక్షుడు శివయ్య, సహాయ కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంకుల వితరణ


ఆలయాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు వితరణగా అందిస్తున్న దాతలు

ధర్మవరం అర్బన్: దేవాలయాలకు ఓవర్ హెడ్ ట్యాంకులు వితరణ చేశామని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షుడు శీలా నాగేంద్ర తెలిపారు. పట్టణంలో శుక్రవారం దాత వంకదారి సుజాతమ్మ జ్ఞాపకార్థం భర్త రామచంద్రగుప్త, కుమార్తెలు నీరజాదేవి, షర్మిలదేవి, హేలసాదేవి నాలుగు ఆలయాలకు ఓవర్ హెడ్ ట్యాంకులను వితరణ చేశారు. హంపాపురం ఆంజనేయస్వామి క్షేత్రం ఉత్తర ద్వారానికి రూ.25 వేలు, వాటర్ ట్యాంక్, ధర్మవరంలోని ఇందిరమ్మ కాలనీ అయ్యప్పస్వామి ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, వాసవి కాన్యకాపరమేశ్వరిదేవి ఆలయాలకు ఓవర్ హెడ్ ట్యాంకులను అందించారు. కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ కార్యదర్శి జయరాం, ట్రెజరర్ బండి నాగేంద్ర, సభ్యులు పోలా ప్రభాకర్, సత్రసాల మల్లికార్జున, జయంతి వినోద్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హజ్రత్ షహమీర్ ఔలియా దర్గా ఉరుసు


గంధం ఊరేగింపుగా తీసుకొస్తున్న గురువు ఖాదిమానే ఆస్తాన్ షహమీర్ ఔలియా

తలుపుల : మండల కేంద్రం ఎగువపేటలోని ప్రసిద్ధిచెందిన హజ్రత్ షహమీర్ ఔలియా దర్గాలో గురువు ఖాదిమానే ఆస్తానే షహమీర్ ఔలియా ఆధ్వర్యంలో శుక్రవారం ఉరుసు ఘనంగా నిర్వహించారు. తొలుత పోలీస్‌స్టేషన్ బజార్‌లోని జామియా మసీదు దగ్గర నుంచి గురువు ఖాదిమానే ఆస్తానే షహమీర్ ఔలియా గంధం ఊరేగింపుగా హజ్రత్ షహమీర్ ఔలియా దర్గా వరకు తీసుకొచ్చారు. దర్గాలో ఉంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థనలో వందలాది మంది ముస్లింలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కదిరికి చేరిన ప్రచారజాతా


ప్రచారజాతా కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కదిరి అర్బన్: యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ స్వర్ణోత్సవాల సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ప్రచారజాతా శుక్రవారం కదిరికి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనవరి 5 నుంచి 8 వరకు కాకినాడలో యూటీఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలు జరుగుతాయన్నారు. స్వర్ణోత్సవ సభల ప్రచారజాతా మడకశిరలో ప్రారంభమై శుక్రవారం కదిరికి చేరిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ ఎన్నో ఉద్యమాలు చేపట్టిందన్నారు. సీపీఎస్ రద్దు, 12వ పీఆర్‌సీ అమలు జరిగే లోపు 30 శాతం ఐఆర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, కోటేశ్వరప్ప, జయచంద్రారెడ్డి, శ్రీనివాసులు,సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీడీఓగా చంద్రమౌళి బాధ్యతల స్వీకరణ



రామగిరి: మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా చంద్రమౌళి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కణేకల్లు ఎంపీడీఓగా ఉన్న ఆయనకు ఉన్నతాధికారులు రామగిరి మండల ఇన్‌చార్జ్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేస్తున్న కల్లుమడి ఆజాద్‌ను బొమ్మనహాల్ ఎంపీడీఓగా బదిలీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ చంద్రమౌళికి కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

తాడిమర్రి: పరిసరాల పరిశుభ్రతపై ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు శుక్రవారం ప్రజలకు అవగాహన కల్పించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని కునుకుంట్ల, పిన్నదరి, తాడిమర్రి, నార్శింపల్లి, ఎం.అగ్రహారం, చిన్నచిగుళ్లరేవు, పెద్దకోట్ల, చిల్లకొండయ్యపల్లి, దాడితోట, చిల్లవారిపల్లి, రామాపురం తదితర గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు పర్యటించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటింటికీ వెళ్లి నీటితొట్టిలు, పగిలిన కుండలు, పాతటైర్లు, చిప్పల్లో ఉన్న నీటిని పారబోయించారు. అనంతరం వీధుల్లో పర్యటిస్తూ మురుగునీటి గుంతలను గుర్తించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. వారు మాట్లాడుతూ ఇళ్లు, పరిసరాల్లో అపరిశుభ్రత లేకుండా జాగ్రత్త పడాలన్నారు. పరిశుభ్రత లోపిస్తే దోమలు ప్రబలి విషజ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు కృష్ణమ్మ, లక్ష్మీకాంతం, సుగుణ, ఆరోగ్య కార్యకర్తలు హర్షవర్ధన్‌రెడ్డి, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తకు గాయాలు

నల్లచెరువు: మండలంలోని బాలేపల్లికి చెందిన బి.రమేష్ నాయక్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వివరాలు.. శుక్రవారం రమేష్ నాయక్ కదిరి నుంచి నల్లమాడకు తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా గట్లు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన కారు టైర్ పగిలి అదుపు తప్పి రమేష్ బైక్‌ను ఢీకొనింది. ఈ ప్రమాదంలో రమేష్ నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు గమనించి 108 వాహనంలో కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

కార్యకర్తను పరామర్శించిన మక్బూల్ అహ్మద్..

విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త బీఎస్ మక్బూల్ అహ్మద్ కదిరిలో చికిత్స పొందుతున్న రమేష్ నాయక్‌ను పరామర్శించారు. వైద్యం ఖర్చుల కోసం రూ.10 వేలు అందించారు. నాయకుడు హైటెక్ రమణతో పాటు బాలేపల్లి గ్రామస్తులు రమేష్‌నాయక్‌ను పరామర్శించారు.


గాయపడిన రమేష్ నాయక్‌ను పరామర్శిస్తున్న మక్బూల్ అహ్మద్

మొక్కలు నాటిన విద్యార్థులు

పుట్టపర్తి అర్బన్: ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయం, ఎస్‌వీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం పలు పాఠశాలల్లో మొక్కలు నాటారు. పుట్టపర్తి మండలం జగరాజుపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటి సంరక్షించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ రమణమూర్తి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోత్స్న, హెచ్ఎంలు ఈశ్వరరెడ్డి, రమేష్, బాబు తదితరులు మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు.


మొక్క నాటుతున్న విద్యార్థులు

సైబర్ మోసాలపై అవగాహన

కదిరి అర్బన్: మున్సిపల్ పరిధిలోని ఓబులేశ్వర డిఫెన్స్ అకాడమీలో సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీరమారుతి, అడ్వొకేట్ ప్రభాకర్ రెడ్డి, చైర్మన్ ఓబులేసు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ అధికారులు ఫోన్ చేసి ఓటీపీ, సీవీవీ నంబర్ ఎప్పుడూ అడగరని, ఈ విషయాన్ని ఖాతాదారులు గుర్తించుకోవాలన్నారు. పబ్లిక్ చార్జింగ్ పోర్టలను వాడకూదన్నారు. సైబర్ క్రైంలపై 1930 నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయొచ్చన్నారు.

వృద్ధాశ్రమానికి సరుకుల వితరణ

అమడగూరు: మండలంలోని గాజులపల్లి సమీపంలో ఉన్న మాతృశ్రీ వృద్ధాశ్రమానికి కదిరికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ నరసింహారెడ్డి నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను శుక్రవారం అందజేశారు. తన భార్య సరోజమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఏటా నిత్యావసర సరుకులను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మారెడ్డి, నాగభూషణ, నాగిరెడ్డి, పారేశు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు ఘన నివాళి


మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం

ధర్మవరం అర్బన్: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి తీరనిలోటని ఎంఎండీఏ జిల్లా అధ్యక్షుడు రోషన్ జమీర్, నియోజకవర్గ అధ్యక్షుడు దాదాపీర్ అన్నారు. పట్టణంలోని ఎంఎండీఏ కార్యాలయంలో శుక్రవారం మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఎండీఏ సభ్యులు కలీం, షాషావలి, జిక్రియ, నబి రసూల్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శాంతి పూజలు

ఓడీచెరువు: మండల కేంద్రానికి సమీపంలోని ఎం.కొత్తపల్లి బండపై వెలసిన ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి సన్నిధానంలో శుక్రవారం శాంతి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ సంకల్పకుడు పచ్చార్ల ఆంజనేయులు గురుస్వామి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకూ నవరాత్రి ఉత్సవాలు, 25న రథోత్సవం, అనంతరం చక్రస్నానం, శాంతి పూజలు నిర్వహించామన్నారు. అయ్యప్ప మాలధారులకు ముద్దల శ్రీనివాసులు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి


మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని కలసిన నారాయణ

పుట్టపర్తి టౌన్: పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నారాయణకు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి పట్టణంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డిని బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్యాద పూర్వకంగా కలిశారు. తన ఎంపికకు సహకరించినందుకు ఆయన శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.


పద్మావతమ్మ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

బాధిత కుటుంబానికి పరామర్శ

నల్లమాడ: మండలంలోని బాసంవారిపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి డీఎస్ కేశవరెడ్డి మాతృమూర్తి దాసరి పద్మావతమ్మ (90) శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి బాసంవారిపల్లికి వెళ్లి పద్మావతమ్మ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.